
నట్టనడి వేసవిలో మిట్టమధ్యాహ్నం. ఎండ నిప్పులు చెరగవలసిన సమయం. కాని- ఆ వేళ ఎందుకో మబ్బు పట్టింది. అలాని కారుమేఘాలతో ఆకాశం నిండి, వాతావరణం చలగానూ, ఆహ్లాదకరంగానూ అయినా లేదూ! దట్టంగా బూజు పట్టిన వంద వాట్ల బల్బులా సూర్యుడు వెలుగుతున్నాడు. ఎండా, వానా కలగా పులగపు వాతావరణం చిరాగ్గా వుంది, కమల మనసు లాగే. కమల మనసె లాగుందంటే చప్పున చెప్పవచ్చు వాతావరణంలాగ "అని ఎందుకు?" అంటే మాత్రం చాలా చెప్పాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే- పోనీ కమలనే అడిగితే ఏమంటుందో తెలుసా? కాస్సేపేమీ అనదు. మళ్ళీ మీరు ప్రశ్న రెట్టిస్తే - ముందు మిమ్మల్నీ - తర్వాత వాతావరణాన్నీ విసుక్కుంటుంది. అంటే ఓ విసుక్కి కారణం వాతావరణం — రెండో విసుక్కి కారణం మీ ప్రశ్న అన్నమాట.

అసలు కమలకి ఎప్పుడుండవలసిన



ట్టప్పుడు — ఎక్కడుండవలసిందక్కడ ఉండకపోతేనూ - ఎలా జరగవలసినవ లాగ జరక్కపోతేనూ మహా చిరాగ్గా ఉంటుంది. ఏ విషయంలో నయినాసరే ఏమాత్రం హెచ్చుతగ్గులు జరిగినా సహించలేదు, అందుకే అందమయిన ఆమె మొహంమీద తరచు అసహనం చోటు చేసుకుని - చేతనయినంత అందాన్ని మింగేస్తూ ఉంటుంది. వేళ కాని వేళ వానొచ్చిన ఆ వేళ కూడా కమల మొహం అసహనంచేత మించబడిన అందం కలదై అలరారుతోంది.

తల్చుకు - తల్చుకు ఏడుస్తున్న ఆడదాని దుఃఖంలా ఉండుండి- ఒక్కొక్క జల్లు ఉధృతంగానే పడుతోంది. తల్చుకోడానికేం లేనట్టు కాసేపాగింది వాన కొత్త ఊళ్లో కావలసిన ఎడ్రస్‌కోసం వెదుకుతున్న కమలకు కావలసిన తీగ తగిలింది. మరొసారి చేతిలో ఉన్న ఎడ్రస్ సరిచూసుకుని - "యిదే" అనుకుంది. గేటు తీయబోయి ఎందుకయినా మంచిదని పరిసరాలు జాగ్రత్తగా చూసింది. కుక్కలున్న జాడ ఎక్కడా లేదు "గేటుకి బోర్డేమీ లేదుకదా? ఎందుకీ చాదస్తం?" అంటే మటుకు పొరబాటుంటుంది కమల కరిచే కుక్కలు మొరగవట్టే - కుక్కలున్న వాళ్ళు బోర్డులు పెట్టరట.

కుక్కలు పరిసరాల్లో ఎక్కడా లేవని నిర్ధారించుకున్నాక - గేటు తీసి - ఆవరణలో కాలుపెట్టింది కమల. అది ఆహ్వానమవునో - కాదో కాని - బారులు తీరి నుంచున్న గులాబీల పూబాలలు గాలికి తలలూపుతూ ముచ్చట గొలుపుతున్నాయి. ఎదురుగుండా ఉన్న వరండా మెట్లు ఎక్కుతూంటే కుడివైపు నున్న గది తలుపు కింత లావు తాళంకప్ప కనిపించింది. దానిపక్కనేవున్న నేంపేట్ మీద సి. ఆనందరావు అన్న పేరు ముచ్చటగా కనిపించింది. వరండాలో కెళ్ళగానే ఎదురుగుండా వున్న గుమ్మం తలుపూ మూసే వుంది కాని-తాళంకప్ప లేదు. ఆ గుమ్మానికూడా ఎడం పక్కగా ఓ నేం ప్లేటుంది. సి. రమాదేవి. యం. ఏ. అని "బావుంది." అన్నట్టు తలూపి తలుపు తట్టింది కమల.

తలుపు తీసిన చిన్నది రమణి. ఆ సమయానికి చిన్నది కూడా చిరాగ్గానే ఉన్నది. చిన్నదాని చిరాకుకి కారణం కూడా చిన్నదే అది చీదరగా ఉన్న వాతావరణం కాదు. దూరంగా ఉన్న ప్రియుడంక కన్నాకాదు. దగ్గరౌతున్న పరీక్షలుకూడా మొమ్మాటికీ కాదు. మరేమిటంటే ఎంతకీ తరగని ప్రొద్దు పరీక్షలయి యింట్లో కూర్చున్న చిన్నదానికి ఈ ఊళ్ళో పొద్దు పోవటంలేదు "పొద్దు గుంకగా చూసి- మరి పొద్దు పొడవరాదని శపించేద్దునా?" అని కూడా తలపోసింది. కాని, ఓ చిన్న సందేహం శాపం పట్టివ్వాలంటే పాతివ్రత్యం ప్రధానం కదా! పెద్దార్థాలు తియ్యకండి! చిన్నది తన శీలాన్ని తానే శంకించుకుని తనను తానే కించపరచుకోటం లేదుగాని - పతియే లేనిది వ్రతమేమిటని సందేహించింది. తర్వాత చిన్నదానికి కన్నె పిల్లలు పతివ్రతలౌదురా? కారా? అన్న సంశయం వచ్చింది. ఎంతాలోచించినా తెగింది

కాదు. ఇకలాభం లేదనుకుని-ప్రశ్నావళి రామలక్ష్మికి-ప్రమదావనం మాలతీచం దూర్‌కి రాసి పడేసింది. ఓ భారం తీరి పోయినట్టు పీలయ్యింది. ఆ ఉత్తరాలు రాసి పడేశాక-వాటికి జవాబులు వాళ్ళ వాళ్ల తరహాల్లో ఊహించుకోడం మొదలుపెటింది, అసలింతకీ సమాధానా లిస్తారా? లేక యిదివరకే యిలాంటి ప్రశ్నొకటి మిగిలింది, జవాబిచ్చామని ఊరుకుంటారా? అని అనుమానం వేసింది. దీనికి సమాధానం దొరకలేదు. పెదవది ఎంతోకాలం ఎదురు చూశాలి మళ్ళి చిరాకేసింది చిన్నదానికి. సరిగ్గా అప్పుడే తలుపు తట్టింది కమల.

తలుపు తీసిన చిన్నదాన్ని చూసి - "దాటలేదు పదహారేళ్ళు" అనుకుంది కమల. ఈ పిల్ల బహుశా రమాదేవిగారి కూతురయ్యుండొచ్చు అని కూడా అను కుంది పైకి మాత్రం "రమాదేవిగా రున్నారా?" అని మాత్రం అడిగింది

ఆ మాటకి చిన్నది కమలనుచూసి బహుశ అక్కయ్య ఫ్రెండో - తెలిసిన వాళ్లో అయ్యుంటారు. అనుకుంది. "ఎవరూ? అక్కయ్యా! బైటికివెళ్ళింది వచ్చేస్తుంది రండి లోపలికి" అంటూ ఆహ్వానించింది.

చిన్నదాని సమాధానంలో మొదటి రెండుమాటలూ అనవసరం న్యాయానికి తన స్వభావరీత్యా కమల చిరాకుపడాలి "అధిక ప్రసంగం" అని. కాని యిప్పు డలా చిరాకు పడలేదు. ఇందుక్కారణం అంతకన్నా ఎక్కువ చికాకు కలిగించిన విషయం మరోటుండవే రమాదేవిగారు చిన్నదవడం ఎందుకో కమలకు నచ్చ లేదు.

లోపలకు వెళ్ళాలా? మానాలా? అని ఆలోచిస్తున్న కమలను చిన్నదాని మాటలు మొగమాటపెట్టాయి. రండి రండంటూ చెయ్యిగుంజు కూతందుకున్నట్టు తెగ ఆహ్వానిస్తోంది. పోనీలెమ్మని లోప లికే అడుగేసింది కమల.

చిన్నదానికి అదలా వంకయించడం బొత్తిగా నచ్చలేదు. ఆవిడలా వదిలే యడం ఆకలితో నకనక లాడుతున్న సింహం గుహలో కొచ్చిన లేడిపిల్లను వదిలేయడం లాంటిదేని అనుకుంది. చిన్నదాని బుద్ధికూడా యింకా చిన్నదే. ఇంతకన్న మంచి పోలికలు తట్టవ్. ఏమయినా పొద్దుగడవక చస్తున్న తనకు కాలక్షేపానికి ఎవరో ఒకరు దొరకడంతో చూస్తూండగానే కళ్ళముందే - తెలియ కుండానే పొద్దుగుంకిపోయినంతసంతోష మయ్యింది.

పైగా చిన్నదానికి తన సభ్యతా సంస్కారాల మీదా, వ్యక్తిత్వం మీదా చాలా గొప్ప అభిప్రాయా లున్నాయి. దానికి తోడు వాటిని బయట పెడితే బాగుండదన్న వివేకం కూడా ఉంది. అయితే తన గుణగణా లు నలుగురిచేతా గుర్తింపబడాలనీ-కీర్తింప బడాలనీ-కాంక్ష కూడా లేకపోలేదు అందుకే యీ అక్కయ్య కొత్త ఫ్రెండుని చూడగానే తనకున్న పది హేనేళ్ళ-అయిపోయిన యింటర్ పరీ క్షలూ- రావలసిన ఫస్టుక్లాసూ- వచ్చేసిన ప్రయిజులూ యివన్నీ గుర్తుకొచ్చాయి. వీటితోపాటు ఎంతకీ గడవని పొద్దును చిన్నది మరచిపోలేదు. అందుకే

ఎక్కడ వెళ్ళిపోతుందోనని కమలను "రండి-రండంటూ" తెగ మొగమాట పెట్టింది. లోపలకు అడుగుపెట్టిన కమలకు మర్యాదచేసి కూచోపెట్టింది.

"మంచి నీళ్ళిమ్మంటారా?" మర్యాద పాఠంలోని మొదటి పంక్తి అప్పజెప్పాక కాని-గుర్తురాలేదు. చిన్నదానికి సమయా సమయాలు, బయట మళ్ళీ బిల్లు మొదలయ్యింది 'ఛా'నాలిక్కరుచుకుందిచిన్నది. తనను తనే విసుక్కుంది. తన వ్యక్తిత్వము దెబ్బ తిన్నట్లు ఫీలయ్యింది.

కమలకు చిన్నదాని మర్యాదా-చురుకుదనం ముచ్చటగా ఉన్నాయి. సన్నగా-ఎత్తుగా- కలాకలా ఉన్న చిన్నదాన్ని చూసి, వాళ్ళక్క సొగసూ-వయసూ అంచనా వేస్తోంది తన అంచనాకు వచ్చిన జవాబు కమలకు నచ్చటంలేదు. నోరెండి పోయినట్టని పించింది. అందుకే చిన్నదడిగి నప్పుడు మంచి నీళ్ళు పట్రమ్మంది.

చిన్నది మంచినీళ్ళతో పాటు వాళ్ళమ్మని కూడా పట్టుకొచ్చింది ఆవిడ యాభయ్యేళ్ళుంది- నలభయ్యేళ్ళ దానిలా కనిపిస్తోంది. కమలకు మళ్ళీ చిరాకేసింది ఆవిడ నలభయ్యేళ్ళ దానిలా కనిపిస్తున్నందుక్కాదు. ఆవిడ కూతురు కూడా ముప్పయ్యేళ్ళుంది - యిరవయ్యేళ్ళ దానిలా కనిపిస్తుందేమోనని. ఆవిడ ముఖంలో శిధిల సౌందర్య చిహ్నాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి చిన్నదానిలో యింక విరిసీ విరియని అందం తొణికిసలాడుతోంది. అయితే రమాదేవి విరిసిన వెన్నెల్లాగా - విరబూసిన పుష్పం లాగా ఉంటుదన్నమాట. ఈ ఊహే కమలకు నచ్చనది. యీ ఊహే ఆమె సుస్థితమయిన మనసును చికాకుపరచి-అందమయిన ముఖాన్ని చిన్నబుచ్చుతోంది.

చిన్నది కమలకు వాళ్ళమ్మను కమలకు అందంగా పరిచయంచేసింది ఆవిడ కమల నమస్కారం అందుకుని. ఆదరంగా నవ్వింది. వాళ్ళకు తన పరిచయాన్ని చెప్పుకోవడం తన బాధ్యతగా భావించింది కమల. ఫలానా ఊళ్లో ఫలానా ఉద్యోగం చేస్తున్నానని చెప్పింది. తన పేరు చెప్పుకున్నాక. "అలాగా" అంది అమ్మ. ఆఁహా అన్నట్టు చూసింది చిన్నది.

అమ్మ వాతావరణం గురించి మాట్లాడింది. రమాదేవి యింకా తిరిగి రావందుకు యిదీ ఒక కారణమేం అన్నట్టు సూచించింది.తర్వాత "కొంచం పనుంది యిప్పుడే వస్తా"నని లోపలికి వెళ్ళింది.

ఈమాటు చిన్నదాని వంతయింది కమలను ఎంగేజ్ చెయ్యడం. చిన్నది సంతోషంగా ఆ బాధ్యత స్వీకరించి ది.

"శలవులిస్తే పొద్దుపోదండీ!" అంది ప్రస్తావనగా.

"అవును." ఒప్పుకుంది కమల

ఏం చదువుతున్నావ్? ఎక్కడ? మొదలయిన ప్రశ్నలడగనందుకు చిన్నది చిన్నబుచ్చుకుంది.

"ఇంట్లో - మరెవరూ లేక మహా బోరింగ్‌గా వుంది" చిన్నది.

"అవునా? మీ యింట్లో యింకెవరూ అద్దెకి లేరా?" కమల సంభాషణలో పడ్డందుకు సంతోషించింది చిన్నది.

"లేరండీ! అంచే ఫామిలీస్

ఎవరూ లేరు. ఒక బాచిలర్ మాత్రం ముందు గదిలో ఉంటున్నారు, బాచిల రంటే బాచిలర్ కాదనుకోండి!—ఆయన కీమధ్యనే పెళ్లయిందట. ఆవిడ వేరే చోట ఉద్యోగం చేస్తున్నారు. అందుకే ఒక్కరూ ఉంటున్నారు"

"బాచిలర్స్‌కి సాధారణంగా మన వాళ్ళు అద్దెకివ్వరు"

నిజమేనండీ! యిన్నాళ్లూ మేమూ యిచ్చేవాళ్ళంకాదూ! అక్కయ్యకి యీ వూరు ట్రాన్స్‌ఫరయ్యాక—యిల్లు చాలదని మేమే పక్కవాటా ఖాళీ చేయించేసాం! మళ్ళీ యిల్లంతా ఎందుకని ముందుగది మాత్రం అద్దెకిచ్చాం"

"అయితే మీకేం యిబ్బంది లేదన్న మాట ఆ రూంలో ఉన్నాయనవల్ల" యథాలాపంగా అంది కమల.

"లేదండీ! ఆ రూం కూడా ఉంచేసుకుంటే మేం ఒక్కళ్ళమే కదా ఉండాలి. అందుకే యిచ్చాం. తోడుంటారని" సంజాయిషీ యిచ్చింది చిన్నది.

"అయితే ఫర్లేదన్నమాట! మీకు మంచి కాలక్షేపమే" ఈ మాటనేసాక అనుమానమేసింది కమలకి అర్థంలేని వాగుడేమోనని.

"కాలక్షేపమా?" నవ్వింది చిన్నది. "అఫ్‌కోర్స్. కాలక్షేపమే లెండి. కాని టాపిక్ ఆయనతో సంభాషణ కాదు. ఆయనే."

"అంటే?" ఆసక్తికరంగా అడిగింది కమల.

దాంతో చిన్నదాని ఉత్సాహం పెరిగింది. "నా మటుక్కు నేను – ముందా యన్ని చూసి బాగా సరదాగా వుంటారు. మంచి కాలక్షేపం అనుకున్నా. బాగుంటారులెండి ఎర్రగా – బుర్రగా హిందీ సినిమా హీరో లాగుంటారు. కాని – పలుకే బంగారం" నవ్వింది చిన్నది.

"ఏం ఎవరితోటీ మాట్లాడరా?"

"మాట్లాడుతారులెండి. మనం పలకరిస్తే పలుకుతారు. ఆయనంతట ఆయన మాత్రం పలకరించరు. ఓ చిరునవ్వు మాత్రం పడేస్తారు ముఖాన. కవిపిస్తే. మా అమ్మ ఆయన్ని మహా బుద్ధిమంతుడంటుంది. మేం మాత్రం ఏం పేరు పెట్టాలో తెలియక కొట్టుకు ఛస్తున్నాం. మేమంటే నేనూ మా ఫ్రెండ్స్ లెండి. మా అక్కయ్యతో యిలాటి విషయాలు మాట్లాడ్డానికి నాకు దమ్ముల్లేవు. అయినా అది ఆయన్ని తెగ మెచ్చుకుంటుంది."

"అవునా? అయితే ఆయన మీ అక్కయ్యతో మాట్లాడుతారా?"

"ఆఁ! మాట్లాడుతారు. పేపరొచ్చిందా? అని రెండుసార్లూ– కరెంట్ పోయిందా? అని ఒకసారీ అడగడం

సా : గత ఆరు నెలల్లోనూ
ురిగా నవ్వింది రమణి.

బయట వర్షం తగ్గింది. మబ్బులు
ా విడిపోవడం ప్రారంభించాయి.
శం అక్కడక్కడ నీలంగా కని
ింది. కమలకు చికాకూడ పూర్తిగా
పోయిందిప్పుడు.

"వర్షం తగ్గింది. నే వెళ్ళొస్తానమ్మా"
టూ లేచింది. కమల ఎదురు చూడని
ఘంటనకు అదిరి పడింది రమణి
ి అంటోయేంతలోనే కమలే అడి
ది. "ఆనందరావుగారు యింకి ఎన్ని
టలకు వస్తారమ్మా?"

"సాయంత్రం ఆరింటికి?" జవా
ంది రమణి. యిది అసంకల్పిత
ి." మీకు తెలుసాండీ ఆయన?"

ఏమేం వాగానో ఆయన గురించి అ
కుంటూ—గుర్తు చేసుకుంటూ అడిగింది.

"అవునమ్మా నే నాయన భార్య
వస్తామళ్ళీ కొంచెం పనుంది ఊళ్లో
అ టూ బయలుదేరింది కమల.

నిర్ఘాంతపోయింది చిన్నది. తర్వా
నిస్పృహ కూడా చెందింది ఉక్రో:
వచ్చిన చిన్నది అనుకుంది "ఇం
ఆ ద ఎందుకొచ్చినట్టు?" అని

అవును ఎందుకొచ్చినట్టు?

పొయ్యిమీద కూరనీ — పొరుగూ
ఉన్న మొగుణ్ణి ఓ కంట కనిపెట్టా
మరి.


నాణ్యత
మాతయారీ.




ఖ్యాతి తెచ్చినది
లక్షలాది
ప్రజలు.

# పనామా సిగరెట్లు

డిస్ట్రిబ్యూటర్లు: ఆకుల బలరామయ్య & సన్స్
శివాలయం వీధి :: విజయవాడ.
బ్రాంచి ఆఫీసు: గుంటూరు.